ప్రజాశక్తి
గురువారం 31 జూలై 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



చెత్త తొలగింపుపై సమీక్ష

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను క్రమం తప్పకుండా చేపడుతూ, 24 గంటల లోపునే గార్బేజి నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించేసేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ్య సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ అన్నారు. ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి ఉన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ నందన్

మా భూములు ఇవ్వం..!

అధికారుల వద్ద భారులు తీరిన రైతులు -అధికారపార్టీ నేతల కుట్ర

'మా భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వము, రైతులు తెగేసి చెప్పారు.. కొందరు అధికారపార్టీ నేతలు కుట్ర చేసి, భూములు ఇస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని, అందులో ఏమాత్రమూ వాస్తవం లేదు " అని రైతులు తెగేసి చెప్పారు. బుధవారం ఉలవపాడు తహశీల్దార్ కార్యాలయంలో పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు పాల్గొని అధికారులకు అర్జీలు సమర్పించారు. అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోయినా రైతులు ఓపిగ్గా ఉండి తమ అర్జీలను సమర్పించారు. అర్జీలు తీసుకోవాల్సిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్ మధ్యలోనే వెళ్లిపోయారు. కరేడు ఉద్యమంలో చిచ్చుపెట్టి చీలక తేవడానికి అధికారపార్టీ నేతలు కొందరు ప్రయత్నం చేస్తున్నారని, రైతు జెఎసి నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఎట్టి పరిస్థితుల్లో మా భూములు, ఇళ్లు ఇచ్చే ప్రసక్తే లేదని మరోమారు అధికారులకు తెల్చి చెప్పారు...

గ్రీవెన్సులో అర్జీలు ఇచ్చేందుకు బారులు తీరిన రైతులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధమయ్యారనే అసత్యపు ప్రచారాన్ని ఇండోసోల్ కంపెనీ ప్రతినిధులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిని తిప్పికొడుతూ మా భూములు మీకు ఇవ్వమని మరోమారు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టర్ ఆనంద్‌తో సమావేశమైన ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, కొందరు రైతులు, ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు భూములు ఇవ్వడానికి రైతులు అంగీకరించారని ప్రచారం చేస్తున్నారు. వేలాది మంది రైతులు ఉండగా కేవలం ముగ్గురు రైతులను తీసుకెళ్లి భూములు ఇస్తామని కలెక్టర్ వద్ద ఒప్పించారు. దీనిని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కరేడు ప్రాంతంలో ఇండోసోల్ కంపెనీ కోసం ప్రభుత్వం 8,343 ఎకరాలకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే..కరేడులో సుమారు 650 మంది రైతులుంటే కేవలం మాత్రమే తీసుకెళ్లి అంతా ఒకే చెప్పించారు. నిన్నటి వరకు స్థానిక ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు మద్దతు ప్రకటించారు. ఇటీవల నెల్లూరులో జరిగిన డిఆర్సి సమావేశంలో టిడిపి నాయకత్వం విధానం, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మనస్సులోని మాట తెలిసింది. కరేడు రైతులు భూములు ఇవ్వమని చెబుతుంటే,ఇండోసోల్ కంపెనీ కరేడు ప్రజలు,రైతులను మోసగించే పనిలో ఉంది. సోమవారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వంలో 20 మంది నెల్లూరులో కలెక్టర్ ఒ. ఆనంద్‌ను కలిశారు. కరేడు పంచాయతీ జనాభా 15వేల మంది, 18 ప్రాంతాలు, సుమారు 650 మంది రైతులు, వేలాది మంది కూలీలున్నారు. కేవలం ముగ్గురు రైతులను వెంటపెట్టుకొని వెళ్లి రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధమైపోయారని అభూత కల్పన చేస్తున్నారు. పొడమేకల శ్రీనివాసులు, ఒంగోలు పంతులు (శ్రీనివాసులు)కు సుమారు 60 ఎకరాల భూమి ఉంది. ఇది కోర్టులో పెండింగ్ ఉన్నట్లు సమాచారం. బొమ్మిరెడ్డి రామిరెడ్డికి మరో 10 ఎకరాలు ఉంది. ఈ ముగ్గురు రైతులు మాత్రమే తమ భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వద్ద ప్రకటించినట్లు తెలిసింది.

అధికారుల నిర్లక్ష్యమేనా..!

కరేడులో రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధమయ్యారనే విష ప్రచారాన్ని బద్దలు చేస్తూ బుధవారం కరేడు రైతులు పెద్ద ఎత్తున తరలొచ్చారు. ఉలవపాడులోని తహశీల్దార్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్, తహశీల్దార్ శ్రీనివాసులు రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. 98 శాతం మంది రైతులు, ప్రజలు భూములు ఇవ్వమని ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. చివరి వరకు ఉండి రైతుల నుంచి అర్జీలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు ప్రత్యేక అధికారి రాజశేఖర్ మధ్యలోనే వెళ్లిపోయారు. రైతులకు సమాధానం ఇవ్వలేదని అడుగుతున్నా సమాధానం చెప్పకుండా వెళ్లిపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ పర్యటన నేపథ్యంలో

జిల్లాలో ఉద్రిక్తత..!

పోలీసులకు సూచనలు చేస్తున్న ఐజి తదితరులు

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి నేడు జిల్లాకు రానున్నారు. ఎన్నో రోజులుగా వాయిదా పడుతూ వచ్చిన ఆయన పర్యటన ఖరారు కావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. అనేక ఆంక్షలు పెట్టారు. కొత్తూరులో ఏర్పాటు చేసిన హెలిఫ్యాడ్ వద్ద కేవలం పది మందిని మాత్రమే అనుమతించనున్నారు. ఎక్కడా భారీ జన సమీకరణ, నినాదాలు, కార్యకర్తల హడావుడి కనిపించకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గుంటూరు ఐజి, ఎస్‌పి తోపాటు పోలీసు ఉన్నతాధికారులు బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాపితంగా రెండు వేలమంది వైసిపి, నాయకులు, కార్యకర్తలకు పోలీసులు నోటీసులుజారీ చేసినట్లు సమాచారం, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే అరెస్టులు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

- అడుగడుగునా ఆంక్షలు
- రెండు వేల మందికి నోటీసులు
- 900 మందితో భారీ బందోబస్తు
- అతిక్రమిస్తే అరెస్టులు
- భయపడేది లేదంటున్న వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాలో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో జైల్లో ములాఖత్ కావడానికి, టిడిపి దాడిలో ఇళ్లు ధ్వంసమైన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిం చడానికి నేడు ఆయన జిల్లాకు రానున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటూరు రేంజ్ ఐజి త్రిపాఠి, ఇన్‌ఛార్జ్ ఎస్‌పి దామోదర్ దగ్గరుండి బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాపితంగా ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు రెండు వేల మందికి నోటీసులు జారీ చేశారు. ఎవరూ జగన్ పర్యటనలో పాల్గొనవద్దని, తెలిపారు. జగన్ పర్యటించే ప్రాంతాల్లో అడుగడునా ఆంక్షలు పెట్టారు. కొత్తూరు జైలు సమీపంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ కేవలం పది మందిని మాత్రమే అనుమతించారు. జగన్ కాన్వాయ్‌లో కేవలం పది వాహనాలు మాత్రమే అనుమతిస్తున్నారు. ఎక్కడా స్వాగతాలు, జన సమీకరణ, నినాదాలు లేకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పర్యటన కన్నా ఎక్కువ బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా ఆంక్షలు ఉల్లంఘిస్తే అరెస్ట్ చేస్తామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. వైసిపి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఏం జరుగుతుందో చూడాలి

జగన్ పర్యటన ఇలా..!

జగన్‌మోహన్‌రెడ్డి నేడు ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయల్దేరుతారు. అక్కడ హెలిప్యాడ్ నుంచి హెలి కాప్టర్‌లో నెల్లూరు బయలు దేరుతారు. 10.30 గంటలకు కొత్తూరు కు చేరుకుంటారు. 11 కు నెల్లూరు సెంటర్ జైలకు వెళతారు. 11 నుంచి 11.30 గంటల వరకు కాకాణితో ములాఖత్ అవుతారు. 11.50 నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసానికి చేరుకుంటారు. అక్కడ 1 గంట వరకు ఉంటారు. అక్కడ నుంచి హెలిప్యాడ్ వెళ్లి అక్కడ నుంచి బెంగుళూరు వెళతారు.

జగన్ పర్యటనను అడ్డుకునేందుకు కుట్ర : వైసిపి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : నేడు జరగనున్న వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను అడ్డుకునేందుకు చంద్రబాబు డైరెక్షన్లో పోలీసులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని వైసిపి ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కుట్రలో భాగంగానే పోలీసులు ఇప్పటికే జిల్లాలో 2000 మంది వైసిపి నాయకులకు నోటీసులు జారీ చేశారన్నారు. మహిళా నాయకురాలు అని కూడా చూడకుండా అర్ధరాత్రి సమయంలో వారి ఇంటికి వెళ్లి నోటీసులపేరుతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా జగన్ పర్యటనను అడ్డుకోలేరన్నారు.ఇంకా ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పర్యవేక్షకులు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఉన్నారు.

భూసేకరణ అభ్యంతరంపై

ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ మధ్యాహ్నం వరకే..

అర్ధాంతరంగా వెనుదిరిగిన భూసేకరణ డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి -ఉలవపాడు

భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ కావలి రాజశేఖర్ బుధవారం ఉలవపాడు తహశీల్దార్ కార్యాలయం లో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. రామాయపట్నం పోర్టు వద్ద పరిశ్రమల వాడ నెలకొల్పుటకు కరేడు గ్రామ పరిధిలో 8348 ఎకరాలను రైతుల వద్ద నుండి సేకరించటకు 19.6.2025న గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. 29.6.2025న కరేడు రైతులు మా భూములు ఇవ్వము మా ఇళ్లను ఖాళీ చేయము సేవ్ కరేడు పేరుతో జాతీయ రహదారి దిగ్బంధనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించకుండా ఏకపక్షంగా ప్రభుత్వం ముందుకు పోతుందని విమర్శ చేయటంతో, ఈ నెల నాలుగున కరేడు గ్రామ సచివాలయంలో సభ నిర్వహించి ప్రజల అభిప్రాయాలను అర్జీల రూపంలో తీసుకున్నారు. ఈ సభలో ప్రజాసంఘాల నాయకులు, గ్రామ రైతులు మేము సెంటు భూమి కూడా ఇవ్వమని ఏకవాక్య తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. రైతులు ఇచ్చిన అర్జీలపై ఈరోజు తగు ఆధారాలతో లేదా డాక్యుమెంట్ లతో తహసిల్దార్ ఆఫీస్ కి రమ్మని భూ సేకరణ ఉప కలెక్టర్ రాజశేఖర్ గ్రీవెన్స్ నిర్వహించారు. మేము భూములే ఇవ్వమంటే, మీరు అభ్యంతరాలు చెప్పమని మంగళవారం ఫోను చేయటం నోటీసులు ఇవ్వటం ఏమిటనని ప్రశ్నించారు. మాకు అభ్యంతరాలు సమర్పిం చుకునేందుకు ఈనెల 18వ తేదీ వరకు సమయం ఉన్నది అని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో 642 మంది రైతులు, మత్స్యకారులు, గిరిజనులు, దళితులు,మా పొలాలు ఇవ్వం, ఇళ్లు ఖాళీ చేయమనివ్యక్తిగతంగా హాజరైన అర్జీలిచ్చారు. సాయంత్రం ఐదు గంటల వరకు జరగాల్సిన గ్రీవెన్స్ కార్యక్రమం మధ్యాహ్నానికే ముగిసింది. ఐదు గంటల వరకు తహశీల్దార్ కార్యాలయంలో అర్జీలు తీసుకోవాల్సిన ఉప కలెక్టర్ అర్ధాంతరంగా మధ్యాహ్నానికే కావలి చేరుకున్నారు. తర్వాత అర్జీలు ఇవ్వడానికి వచ్చిన రైతులు ఉసూరు మంటూ వెనతిరిగి వెళ్లారు. అనంతరం భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజశేఖర్ ను విలేకరు బృందం దీనిపై అభిప్రాయం అడగగా నో వాయిస్ అని వెనుతిరిగి వెళ్లిపోయారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఎస్ డ్యూటీ ఎస్ కె హసీనా, ఆర్ఐ వహీద్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు హాజరైన రైతులు

ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ప్రాధాన్యత ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆనంద్ ఆయాశాఖల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లాలో పురోగతిలో వున్న రహదారులు, బ్రిడ్జి నిర్మాణాలు, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ అభివద్ధిపనులు, భూసేకరణ, జల్‌జీవన్‌మిషన్ పనులపై ఆయాశాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారుసోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈలు వెంకటరమణారెడ్డి, రాధాకష్ణారెడ్డి, దేశ్‌నాయక్, గంగాధర్ పాల్గొన్నారు

వ్యవసాయాధికారులకు వర్క్‌షాప్

ఆధునిక టెక్నాలజీ ఆసరాగా వ్యవసాయాన్ని రైతుకు లాభదాయకంగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సంబంధిత అధికారులనుకలెక్టర్ ఒ. ఆనంద్ కోరారు.బుధవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో అగ్రిస్టాక్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా తీసుకువచ్చే నూతన వ్యవసాయ మార్పులపై వ్యవసాయ అధికారులకు కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రిస్టాక్ అనేది రైతు రిజిస్ట్రీ, జియో-రిఫరెన్స్ విలేజ్ మ్యాప్స్ క్రాప్ సోన్ రిజిస్ట్రీతో సహా ముఖ్యమైన వ్యవసాయ డేటాసెట్‌లను ఏకీకతం చేసే సమాఖ్య అన్నారు.

సజావుగా కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : నగర పాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశం కార్పొరేషన్ కార్యాల యంలోని డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలామ్ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగింది. మేయర్ స్రవంతి జయవర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌన్సిల్ సభ్యుల సమక్షంలో 111 మెయిన్ అజెండా, 6 సప్లిమెంటరీ అజెండా, 15 టేబుల్ అజెండాలుగా మొత్తం ప్రవేశపెట్టిన 132 తీర్మానాలను అజెండాగా ప్రకటించగా, అన్ని తీర్మానాలను కౌన్సిల్ సమక్షంలో ఆమోదించారు.కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, సయ్యద్ తహసీన్ ఇంతియాజ్, కార్పొరే టర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పాలక సంస్థ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : వేదాయపాళెం పోలీసు స్టేషన్ పరిధిలో బైక్‌లు చోరీ చేసి తప్పించుకొని తిరుగుతున్న పీట్ల వంశి (22) అను నిందితుడిని గొలగమూడి క్రాస్ రోడ్డు సమీపంలోని అంబర్‌ఉడ్ ఇంటర్ నేషనల్ స్కూల్ వద్ద వేదాయపాళెం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం వేదాయపాళెం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడి అరెస్టుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రెండు లక్షల, 50 వేలు విలువ చేసే రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్న స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలపై ఐక్య పోరాటం

ప్రజాశక్తి-నెల్లూరు : అంబాపురం అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలో నూతన కమిటీ ఏర్పాటైంది. బుధవారం అంబాపురం అంగన్‌వాడీ సెక్టార్ సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ రూరల్ కమిటీ నుంచి రూరల్ సిఐటియు అధ్యక్షులు కొండ ప్రసాద్ , షాహినా బేగం హాజరైయ్యారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం నిమిత్తం ఐక్యపో రాటాలు చేయాలన్నారు. అనంతరం నూతనంగా సెక్టార్లో 15 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఇద్దరు ఆయాలను సభ్యులుగా చేర్చుకున్నారు. నూతన కమిటీకి అధ్యక్షురాలుగా ఎస్ శాంతి. కార్యదర్శి గా రత్నమ్మ కోశాధికారిగా లక్ష్మీ లను ఎంపిక చేశారు. సభ్యులు మంజులమ్మ ,ఎం. రమాదేవి, ఎం.నాగభూషణమ్మ,ఎం సుజాత,లలిత పాల్గొన్నారు.

'టిఆర్ఆర్'లో ఇంటర్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ ,సెకండియర్ ఎంపిసి,బైపిసి,సిఇసి,హెచ్ఇసి తదితర గ్రూపులలో అడ్మిషన్లకు ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ కతికాశుక్ల ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జులై 31 వ తేదీ చివరి తేదీ ఉందని, ఇప్పటివరకు అడ్మిషన్ పొందని విద్యార్థులు వెంటనే కళాశాల ను సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చునని ప్రిన్సిపాల్ ఎస్‌కె నాగూర్ వలి తెలిపారు. కళాశాలలో చదువు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఉచితంగా ఇస్తామన్నారు.

జగన్‌కు ఘన స్వాగతం పలకాలి : బుర్రా

ప్రజాశక్తి-కందుకూరు : నేడు జిల్లా పర్యటనకు వస్తున్న వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని కందుకూరు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. జగన్ పర్యటను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం బుర్రా కందు కూరులో సమావేశం నిర్వహించారుఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ పెట్టాలన్న ఆలోచనను విరమించుకున్నా: వేమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్జ్ పరిశ్రమను నెలకొల్పాలని భావించాను కానీ కొంతమంది దీనిపై దుష్ప్రచారం చేశారు. అందుకే ఫ్యాక్టరీ పెట్టాలన్న ఆలోచనను విరమించు కుంటున్నామని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. నెల్లూరు నగరంలోని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అంశాలను వెల్లడించారు.క్వార్జ్ ఫ్యాక్టరీ పెట్టి వేయి మంది కార్మికులకి ఉపాధి కల్పించాలని అనుకున్నారూ.400 కోట్ల పెట్టుబడి పెట్టి ఆ మేరకు పనులు చేద్దాం అని ప్రభుత్వాన్ని అడిగాను. అక్రమ మైనింగ్ లేకుండా న్యాయబద్ధంగా క్వార్జ్ పరిశ్రమ నెలకొల్పాలని అనుకున్నానా సొంత డబ్బుతో నేను సేవ చేస్తూ ఉంటే నా పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారు.నాకు అవినీతి చేయాల్సిన అవసరం లేదు అన్నారు.

బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు బాలికల హైస్కూల్లో న్యాయ సేవల అధికారి సమస్త ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రం బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్వారకా రాణి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో న్యాయవాది పి. కోటయ్య మాట్లాడుతూ డబ్బుతో కానీ ఇతర ప్రయోజనాలను ఎరగా పెట్టి ప్రలోభపరుస్తూ అక్రమ రవాణా వ్యాపారం, దోపిడి ,అక్రమ వ్యాపారం బెదిరించి గాని దౌర్జన్యంగా బలవంతంగా ఎత్తుకొని పోవుట చట్టపరంగా నేరమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం మనుషుల క్రమ విక్రయాలు నిషేధమన్నారు. ఎం అయ్యప్ప ,షేక్ జమీర్ ,న్యాయవాదులు పాఠశాల సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వంపై వ్యతిరేకిత : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని ఏకలవ్య నగర్‌లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై సమావేశం నిర్వహించి అనంతరం వార్డులో పర్యటించిన వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేక వచ్చిందన్నారు. బుధవారం కందుకూరు పట్టణం ఏకలవ్య నగర్ లో బాబు షఉరిటీ..మోసం గ్యారెంటీ.. చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమం రచ్చబండ నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూతు జాయింట్ సెక్రెటరీ గణేశం.గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొలు బ్రహ్మానందం నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు యరమల.నాగభూషణం ఉన్నారు.

అపోలో ఆస్పత్రిలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు : 45 ఏళ్లు దాటిన మహిళలకు సోకే జన నేంద్రియ కేన్సర్లను ముందుగానే గుర్తించి వారికి సరైన చికిత్స అందించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించేందుకు నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో " ఎండ్ - ఓ చెక్ " పేరుతో ప్రత్యేక కార్యక్ర మాన్ని ప్రారంభించినట్లు హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ తెలిపారు.. బుధవారం అపోలో హాస్పిటల్ లో ఆ కార్యక్రమాన్ని సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జివివి ప్రసాద్ రెడ్డి, ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు.ఆయనతోపాటు సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జివివి ప్రసాద్ రెడ్డి, ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ హరిత, యూనిట్ హెడ్ బాలరాజు మాట్లాడారు.

హైదరాబాద్‌లో కందుకూరు వాసి దుర్మణం

ప్రజాశక్తి-కందుకూరు : హైదరాబాద్‌లో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కందుకూరు మండలం, కొండముడుసు పాలెం గ్రామానికి చెందిన శాలిని (34) మతి చెందింది.గత కొంత కాలంగా హైదరాబాద్‌లో కాపురం ఉంటున్న శాలిని తన పిల్లలను స్కూటీలో స్కూల్ వద్ద దింపి వస్తుండగా నీటి ట్యాంకర్ ఢీకొనిగా అక్కడికక్కడే మతి చెందింది. మతదేహాన్ని పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేశారు.ఈ ఘటనతో కొండము డుసుపాలెంలో విషాద చాయలు అలుముకున్నాయి.

శాలిని (ఫైల్)

వైఎస్ జగన్ పర్యటనకు పటిష్ట బందోబస్త్

ప్రజాశక్తి-నెల్లూరు : వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నగర పర్యటన నేపథ్యంలో భద్రతాపరంగా ఎటువంటి లోపాలు చేసు కోకుండా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతోపాటు 900 మంది పోలీసు అధికారుల పర్యవేక్షణలో నిరంతర నిఘా కొనసాగుతుందని గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. బుధవారం మాజీ సిఎం వై.యస్.జగన్మోహన్ రెడ్డి నగర పర్యటన సందర్భంగా ఇన్‌ఛార్జి ఎస్‌పి ఎఆర్ దామోదర్‌తో కలిసి ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద బందోబస్త్ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య , పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి నేతలకు నోటీసులు అందజేత

వైసిసి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటనకు వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకోని పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో పలువురు వైసిపి నేతలకు పోలీసులు నోటీసులు అందజేశారు. సుజాతమ్మ కాలనీలోని ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసానికి 4వ నగర పోలీసులు వెళ్లి ఎటువంటి ప్రదర్శనలు నిర్వహించరాని, రెచ్చగొట్టే విధమైన ప్రకటనలు చేయరాదని కోరుతూ నోటీసులు అందించారు. మాజీ మంత్రి పి అనీల్‌కుమార్ యాదవ్‌కు 4వ నగర పోలీసు స్టేషన్ అధికారులు, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి, వైఎస్‌ఆర్‌సిపి యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జునకు బాలాజీనగర్ పోలీసులు

మాట్లాడుతున్న ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

కందుకూరు పట్టణంలో ప్రదర్శన

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : ఐద్వా

ఘనంగా కందుకూరు పట్టణ మహాసభ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహాసభ బుధవారం జరిగింది. కందుకూరు అంకమ్మ దేవాలయం వద్ద నుండి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో మహాసభ జరిగింది. మహాసభకు ఎం పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్కె మస్తాన్‌బి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి శివ కుమారి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కె మున్వర్ సుల్తానా పాల్గొన్నారు. ఈ మహాసభ ఉద్దేశించి జిల్లా కార్యదర్శి ఎస్కె మస్తాన్ బి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల మహిళలపై అధిక ఆర్థిక భారాలు పడుతున్నయన్నారు. మహిళలు, బాలికలపై హింస పెరిగిపోతుందన్నారు. . ప్రభుత్వం ఆదానీ స్మార్ట్ మీటర్లు పెట్టాలని ప్రయత్నాలు చేస్తుందని దీనిని మహిళలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మా ఇంటికి మీటర్ పెట్టొద్దని నిలదీయాలని తెలిపారు. జిల్లా అధ్యక్షులు టి శివ కుమారి మాట్లాడుతూ మహిళా సంఘం నిర్మాణం కార్యకలాపాలు మహిళలని ఐక్యపరిచటం ఈ విషయాల మీద మాట్లాడారు. రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ మున్వర్ సుల్తానా మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల సంపాదన తక్కువ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రతి కుటుంబం ఫైనాన్స్ అప్పులకు బలి అవుతున్నారని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

కందుకూరు పట్టణ ఐద్వా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. పట్టణ ఐద్వా అధ్యక్షులుగా ఎం పద్మావతి, ఐద్వా పట్టణ కార్యదర్శిగా ఎస్.కె మల్లిక ,ఉపాధ్యక్షులుగా ఎం లక్ష్మీకాంతం, సహాయ కార్యదర్శిగా దారా సుజాత, కోశాధికారిగా ఎస్కే షాహిదా మరో 9 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఐద్వా జిల్లా నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలియజేస్తూ కందుకూరు పట్టణ ఐద్వా మహాసభ జయప్రదం కొరకు ఆర్థికంగా హార్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, మల్లిక

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-కందుకూరు

సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం ప్రజలకు అందుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని 15వ వార్డు పోతురాజు మిట్ట ఇస్లాంపేట ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.వార్డు లోని ప్రతి ఇంటికి తిరుగుతూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు.పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, వార్డు నాయకులు షేక్ సలాం, భాష, అబ్దుల్ రెహమాన్, రఫీ, గౌస్ బాషా, సుభాని, రసూల్ పార్టీ నాయకులు నార్నే రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్ ఉన్నారు

షోకాజ్ నోటీసులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : :కందుకూరు బాలిక సదన్ లో పనిచేస్తున్న ఉద్యోగులు,సిబ్బందికి మరోసారి ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పట్టణంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలిక సదన్ పేరుతో బాలికల హాస్టల్ ను ప్రభుత్వం నిర్వహిస్తుంది. స్థానిక మారెమ్మ మిట్ట వద్ద ఉన్న బాలిక సదన్‌ను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఇటీవల తనిఖీ చేశారు. ్న చిన్నారులు బట్టలు ఉతుకుతూ అయనకి కనిపించారు..దీనిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. కొద్దినెలల కిందట హాస్టల్లో చదువుకుంటున్న చిన్నారి బాలికల చేత మరుదొడ్లు కడిగిస్తున్న విషయాన్ని ప్రజాశక్తి ఫోటోలతో సహా వెలుగులోకి తెచ్చింది. దానిపై ఉన్నాతాధికారులు బాలిక సదన్‌ను తనిఖీ చేసి చిన్నారుల చేత మరుగుదొడ్లు ఎందుకు కడిగిస్తున్నారు అనే విషయంపై విచారణ జరిపారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి ఆ విషయంపై షోకాజు నోటీసులు ఇచ్చి సమాధానం ఇవ్వమని అడిగారు. బాలికా సదన్‌లో పని చేస్తున్నా కొందరు వ్యక్తులను మీరే ఫోటోలు తీసి పత్రికలకు పంపారని వేధించడం మొదలుపెట్టారు. ఇది జరిగిన కొద్ది రోజులకే మళ్లీ బాలికా సదన్‌లో చదువుకుంటున్న బాలికలు బట్టలు ఉతకడం ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు కనిపించటం చర్చనీయాంశమైంది. ఈ విషయంపైనే జిల్లా ఉన్నతాధికారులు నోటీసులో జారీ చేశారు. బాలికా సదన్ నిర్వహణ చక్కబెట్టడానికి ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేక గాలికి వదిలేస్తారు వేచి చూడాలి.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ మంత్రి నారా లోకేష్, ఆదేశాలతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్ రెడ్డి సహకారంతో ఆగస్టు 1, 2 తేదీలలో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రత్యేకంగా పట్టణ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియోతో మాట్లాడుతూ ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్‌మేళాకు సుమారు 70కి పైగా కంపెనీలు సుమారు 3వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పాసై సర్టిఫికెట్ పొందిన వారికి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఐటీ కంపెనీలు సుమారు 200 నుండి 300 వరకు యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆత్మకూరు నియోజకవర్గంలో పేదరికం రూపుమాపేందుకే మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పారిశుధ్య కార్మికులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం నగర పంచాయతీ కార్యాలయంలో బుధవారం పారిశుధ్య నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆమె సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు విధులపై సమయపాలన పాటించాలని ఆమె కోరారు. ప్రతినిత్యం డోర్ టు డోర్‌కు వెళ్లి చెత్తను సేకరించాలని ఆదేశించారు. కార్మికులు యూనిఫారం, గ్లోవ్స్, మాస్క్ ధరించి తగు జాగ్రత్తలతో పని చేయాలన్నారు. కార్మికుల ఆరోగ్యంపై ఎంఎల్ఎ వేమిరెడ్డి సహకారంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ డి బాలకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, కార్మికులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

ప్రజాశక్తి- సీతారాంపురం : ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తమ వృత్తిలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఆదర్శంగా నిలవాలని ఎంపిడిఒ సాయిప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి హాజరు కాని జలువలని నాలుగు పంచాయతీల క్షేత్ర సహాయకులకు మెమో జారీ చేయడం జరుగుతుందన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వీక్లీ రివ్యూ మీటింగ్‌లో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్ల తో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కూలీల మస్టర్లను ఎప్పటిక ప్పుడు రోస్టర్‌లో నమోదు చేసుకుంటూ రికార్డు రూపంలో సంబంధిత శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. విధుల్లో ఎవరు అలసత్వం వహించవద్దని హెచ్చరిక జారీ చేశారు. కార్యక్రమంలో ఏపిఓ శ్యామల, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జామాయిల్ తోట దగ్ధం

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని గరిమెనపెంట పంచాయతీలో జామాయిల్ తోట దగ్ధమైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు యరవ కృష్ణయ్య తెలిపిన వివరాల మేరకు.. చల్లగిరగల ప్రాంతంలో ఉన్న 15 ఎకరాల జామాయిల్ తోటకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని పొలంలోకి వెళ్లి స్థానిక రైతులు చూసి తనకు సమాచారం ఇచ్చారని ఆయన తెలిపారు. రైతులే ట్రాక్టర్ ట్యాంకర్లతో నీటిని తెప్పించి మంటలు ఆర్పడం జరిగిందన్నారు. ఈ ఘటనలో సుమారు 11 ఎకరాల జామాయిల్ పంట కాలిపోయిందని ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తమపై కక్ష సాధించేందుకు కావాలని తమ తోటకు నిప్పుపెట్టారని రూ.10 లక్షలు పైగా నష్టం జరిగిందని వాపోయారు. పోలీసులు విచారణ జరిపించి ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మకూరు డివిజన్‌లోని సంగం, మర్రిపాడు, కలువాయి, సీతారాంపురం, ఉదయగిరి, మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, డిప్యూటీ ఎంపిడిఒలకు గ్రామ పంచాయతీల్లోని నివాస గృహాల గురించి సర్వేను సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సర్వే చేసే విధానం గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం డిప్యూటీ ఎంపిడిఒ భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పసుపులేటికి నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు పంచాయతీ చెంచులక్ష్మీపురం గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు పసుపులేటి సుధాకర్ సోదరుడు పసుపులేటి వెంకట రమణయ్య ఇటీవల మరణించగా వారి ఉత్తర క్రియల కార్యక్రమం బుధవారం వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏలు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని పసుపులేటి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, మేకల శ్రీను, ఎకె సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, జనార్దన్ రెడ్డి, కళ్యాణ్, బిజ్జం వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళులు

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండలం నందిగుంట గ్రామం మాజీ సర్పంచ్ గంగపట్ల పిచ్చమ్మ మంగళవారం మృతి చెందడంతో టిడిపి మండలం, గ్రామ నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఎస్‌సిసెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య తల్లి మృతి చెందడంతో, ఆయనకు తెలుగుదేశం నాయకులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా శ్రీనివాసులు యాదవ్, జువ్వలి రాజారావు, వనిపెంట సుబ్బారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, జయంత్ రెడ్డి, వెంకట రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

బ్లడ్‌గ్రూప్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-కావలి : శ్రీపొట్టి శ్రీరాములు పుర్వపాలక ఉన్నత పాఠశాలలో రెడ్‌క్రాస్ కావలి శాఖ ఆధ్వర్యంలో 10వ ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్.సి.సి కెడెట్లకు రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన బ్లడ్‌గ్రూప్‌ను ఖచ్చితంగా తెలుసుకొని ఉండాలని, రక్తంలో గ్రూపుల విభజన, వాటి వాటిని ఏమి చేస్తే ఉన్నాయి, విశ్వ దాత, విశ్వగ్రహీత, అరుదు అయిన గ్రూపుల గురించి చక్కగా వివరించారు. కార్యక్రమంలో ఎన్.సి.సి ఆఫీసర్ టి.కొండారెడ్డి, ఉపాధ్యాయులు బి.సరళ కుమారి, సుజన, వాసవి, జనార్దన్ రెడ్డి, విజయభారతి, రెడ్‌క్రాస్ సిబ్బంది సి.హెచ్.వెంకటేశ్వర్లు, జె.శేషమ్మ, ఎ.అనిల్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకానికి ఆధార్ ఎన్ పిసిఐ లింక్ తప్పనిసరిగా బ్యాంక్ అకౌంటుకు చేసుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.శిరీష్ అన్నారు. ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాలెం, బట్టేపాడు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విఏఏలు సంధ్య, శ్రీహర్ష, విఆర్ఓ వెంకటేశ్వర్లు, అప్పారావుపాలెం, బట్టేపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : వ్యవసాయ అధికారి జహీర్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రైతులందరూ ఈ -పంటలో పంట సాగు చేసిన వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఆదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకంలో బ్యాంక్ అకౌంట్‌కు ఆధారం లింకులేని వారి పేర్లు రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించబడి ఉన్నాయని, రైతులు ఆధార్ లింక్ చేసుకోకపోతే వల్ల వారికి డబ్బులు జమ అయ్యే అవకాశం ఉందన్నారు.

కూటమి పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి

ప్రజాశక్తి-దుత్తలూరు

కూటమి పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. దుత్తలూరు మండలం బండకిందపల్లి గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక ఏడాది పూర్తి అయినా సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గ్రామ ప్రజలకు తెలియజేశారు. కూటమి పాలనలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన పెన్షన్ల పెంపు దీపం 2 పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

సిలిండర్స్ తల్లికి వందనం పథకాలు గురించి ప్రజలకు వివరించారు రైతులను ఆదుకొనేందుకు ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకంతో పాటు ఆగష్టు 15 నుంచి అమలు చేయునున్న మహిళలకు ఆర్.టి.సి. బస్సుల్లో ఉచిత ప్రయాణం గురించి తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వారి వివరాలు సేకరించి వాటిని త్వరగా పరిష్కరిస్తామని తల్లికి వందనం తదితర ప్రభుత్వ పథకాలు అందని వారి సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఇంటింటికి వెళ్లి కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పేలపూడి వెంకట రత్నం, మాజీ మండల అధ్యక్షుడు శ్రీ కూర్తి రవీంద్రబాబు, మాజీ మండల కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి మాజీ జెడ్‌పిటిసి సభ్యులు చిదర్ల మల్లికార్జున, మాజీ సొసైటీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు పాములా మహేష్ యాదవ్, నియోజక వర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్ల ప్రసాద్, మండల, గ్రామ సీనియర్ నాయకులు. పాల్గొన్నారు.

జగన్ రాక కోసం లక్షలమంది పడిగాపులు

ప్రజాశక్తి-కావలి

మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం లక్షల మంది వేచిఉన్నారని మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కావలి వైసిపి కార్యాలయంలో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎంఎల్ఎ మాట్లాడుతూ నెల్లూరులో అక్రమ కేసులో జైలుకు వెళ్లిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించడానికి వస్తున్న సందర్భంలో, జగనన్న అభిమానుల్ని, అడ్డుకోలేరని లక్షల మంది సమూహంగా వచ్చే అవకాశం ఉందని, దీనిని అడ్డుకొనేందుకు ,కార్యకర్తలకు, నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న, అక్రమంగా మైనింగ్, గ్రావెల్, మెటల్, ఇసుక, సముద్రపు ఇసుక దందా, రౌడీయిజం, గూండా ఇజంపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇకపై ఎటువంటి అక్రమ కేసులకి

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి

భయపడేది లేదని, మీరు కావాలని అభివృద్ధి చేస్తే నేను బెంగుళూరులో ఉంటానని, తప్పు చేస్తే క్షణాల్లో కావలిలో ఉండి ప్రజల పట్ల పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన గాలి కృష్ణారెడ్డి అని సంబోధిస్తూ అభివృద్ధిపై దృష్టి పెట్టండి అరాచకాలను ఆపమని అన్నారు. కావలికి కాపు కాస్తానని ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి కావలికి ద్రోహం చేస్తున్నారని ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియజేశారు.

మంత్రి ఆనంకు స్వాగతం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కర్నూల్ జిల్లా పర్యటన ముగించుకొని నెల్లూరు వెళ్తూ మార్గమధ్యలో టిడిపి మాజీ కన్వీనర్ నారాయణ నివాసానికి చేరుకోగా ఎఎంసి చైర్మన్ జనార్దన్ నాయుడు, నారాయణ స్వాగతం పలికారు. మంత్రి కొంత సమయం విశ్రాంతి తీసుకొని అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రతి రైతు ధరలు లేక ఉన్నారని అదుగాగా కొనుగోలుదారులు ధరలు చాలా వరకు తగ్గించడానికి పెట్టిన పెట్టుబడులు కూడా రావని మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరైన ధర చెల్లించి పొగాకు కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో యర్రగుంట వెంకటేశ్వర్లు, రవీంద్ర రెడ్డి, రత్నయ్య, కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు

ప్రజాశక్తి-సీతారాంపురం

ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న నోషనల్ ఖాతాల సమస్యను పరిష్కరించాలంటూ సీతారాంపురం మండలం రైతులు రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతూ వేడుకుంటున్నారు. తమ తాతల తల్లిదండ్రుల ఆయామ్ నుండి అనుభవిస్తున్నట్లు ద్వారా కొనుగోలు చేసిన భూములు మండలంలోని సింహభాగం మూడు లక్షల చిల్లర నోషనల్ ఖాతాలో ఉండి ప్రభుత్వ పథకాలకు తాము నోచుకోలేక పోతున్నాం అన్నది రైతుల వాదన. నోషనల్ ఖాతాల సమస్య కారణంగా సబ్సిడీలో విత్తనాలు, రైతు భరోసా వివిధ పథకాలు ఏమీ తమకు అందడం లేదని తమ నోషనల్ ఖాతాలను పరిష్కరిస్తే ప్రభుత్వ పథకాలను అందుకోగలమని రైతులు చెబుతున్నారు. సంవత్సరాల్లో తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రభుత్వ నిర్ణయం కారణంగా ఏమి చేయలేకపోతున్నామని రెవెన్యూ అధికారులు చెబుతున్నడంతో రైతులు నిరాశతో వెనుక తిరుగుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి అపరిష్కృతంగా ఉన్న నోషనల్ ఖాతాల సమస్యను పరిష్కరించే దిశగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జనసమీకరణ చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ఆత్మకూరు సిఐ గంగాధర్

వైసిపి అధ్యక్షుడు, మాజీసిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనలో జన సమీకర ణాలు, నినాదాలు, ర్యాలీలు సభలు నిషేధమని ఆత్మ కూరు సిఐ గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ 31వ తేదీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన పై ఆంక్షలు ఉండటంతో బలవంతపు జనసమీకరణకు, ఫ్లెక్సీలు, ఫ్లకార్డుల ప్రదర్శనలకు, ఉద్యోగ భరిత నినాదాలకు, ప్రసంగాలకు అనుమతులు లేవన్నారు. ఇప్పని అనుమతులలో సభలు, ర్యాలీలు లేనందున ఆత్మకూరు సర్కిల్ నుండి జనాలు తరలించడం, వాహనాలలో ర్యాలీగా వెళ్లడం లాంటి కార్యక్రమాలు చేపట్టకూడదన్నారు. ముందస్తుగా తెలిపిన సూచనలు పాటించకుండా ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం ఎస్ఐ ఎ.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉదయగిరి సర్కిల్ పరిధిలో ఆంక్షలపై ఈ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. 31వ తేదీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనపై ఆంక్షలు ఉండటంతో జన సమీకరణకు అనుమతులు లేవన్నారు. అందులో భాగంగా మండల వైసిపి నాయకులు ఎవరైనా జన సమీకరణ చేసినా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా నాయకులు కార్యకర్తలు గుంపులు గుంపులుగా వెళ్లడం, వాహనాలలో ర్యాలీగా వెళ్లడం లాంటి కార్యక్రమాలకి అనుమతులు లేవని పోలీసులకు సహరించి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టరాదని ఆయన కోరారు. అనంతరం మండలంలోని నాయకులకు జగన్మోహన్ రెడ్డి రాకకు జన సమీకరణ అనుమతులు లేవని ముందస్తు నోటీసులను అందజేశామన్నారు.

ప్రజాశక్తి-సంగం : సర్కిల్ కార్యాలయంలో సిఐ వేమారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. 31వ తేదీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనపై ఆంక్షలు ఉండటంతో జన సమీకరణకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. సంగం, చేజర్ల, ఎఎస్ పేట మండలాల వైసిపి నాయకులు ఎవరైనా జన సమీకరణ చేసినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుంపులు గుంపులుగా వెళ్లడం, వాహనాలలో ర్యాలీగా వెళ్లడం లాంటి కార్యక్రమాలకి అనుమతి లేదని చేపట్టకూడదని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి గురువారం నెల్లూరులో పర్యటించనున్న నేపధ్యంలో జనసమీకరణకు అనుమతులులేవని ఎస్ఐ పి.ఆదిలక్ష్మి తెలిపారు. ఈ నేపధ్యంలో ఎస్ఐ పి.ఆదిలక్ష్మి సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జన సమీకరణకు ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. మండలంలోని వైసిపి నాయకులు .ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, పెద్దసంఖ్యలో ర్యాలీగా వెళ్లడం వంటి కార్యక్రమాలు నిషేధమన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆదిలక్ష్మి హెచ్చరించారు.

థియేటర్‌ను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి

షార్ట్ సర్క్యూట్‌తో సినిమా థియేటర్ దగ్ధం

- సంఘటనా స్థలంలో ఎంఎల్ఎ పరిశీలన

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని స్రవంతి సినిమా థియేటర్ లో షార్ట్ సర్క్యూట్ బుధవారం జరిగింది. థియేటర్ లో కొన్ని ఆధునికీకరణ పనులు చేస్తుండగా ప్రమాదం సంభవించింది. భారీగా మంటలు ఎగసి పడటంతో ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక దళం సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ హాల్లో "హరిహర వీరమల్లు " సినిమా ప్రదర్శిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి థియేటర్‌ను పరిశీలించారు. పెను ప్రమాదం జరగకుండా మంటలను అదుపులోకి తీసుకొచ్చిన అగ్నిమాపక సిబ్బందిని ఆయన అభినందించారు. నష్టం వివరాలు తెలియరాలేదు.

అదుపుతప్పి ఆటో బోల్తా..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పొంగూరు కండ్రిక వద్ద వద్ద నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై బుధవారం వేగంగా వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో డ్రైవర్‌కు గాయాలు కాగా 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. ప్రమాద సమయంలో ఎదురుగా వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పింది.

వైసిపి నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి-వింజమూరు : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటనపై ఆంక్షలు ఉండడంతో వింజమూరులోని వైసిపి నాయకులకు పోలీసులు నోటీసులు అందజేశారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన కారణంగా ఆంక్షలు విధించడంతో వైసిపి నాయకులు ఎవరైనా జన సమీకరణ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జన సమీకరణ కోసం వాహనాలలో ర్యాలీగా వెళ్లడం గుంపులు గుంపులుగా వెళ్లడం లాంటి కార్యక్రమాలు చేయకూడదని పోలీసులు తెలిపారు. అందులో భాగంగానే వింజమూరు మండల పరిధిలో మొత్తం 8మందికి వైసిపి నాయకులకు సీనియర్ నాయకులకు పోలీసు నోటీసులు అందజేశారు.

హౌస్ అరెస్టులు హేయమైన చర్య

ప్రజాశక్తి-బిట్రగుంట

వైసిపి నేతకు నోటీసులిస్తున్న పోలీసు

వైసిపి నేతలను హౌస్ అరెస్టులు చేయడం హేయమైన చర్యని వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా బుధవారం వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అప్రజాస్వామిక పాలనకు ఇది ఒక నిదర్శనం అని, తమ అభిమాన నాయకుడు వస్తుంటే తమను పోవద్దని చెప్పే హక్కు ఈ ప్రభుత్వానికి ఉందా.. అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆధారణాన్ని చూసి ఓర్చుక ప్రజల్లో వున్న అభిమానాన్ని తట్టుకోలేక ఎలాగైనా పక్కదారి పట్టించాలని ఈ ప్రభుత్వం ఏవేవో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని తెలిపారు. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఇదేవిధంగా ఆంక్షలు పెట్టి ఉంటే ప్రతిపక్షం నాయకులు బయట తిరిగేవారా అని, లోకేష్ బాబు పాదయాత్ర చేసేవారా ఆలోచించుకోవాలి అని, ప్రజా స్వామ్య వాదులు వీటిని ఒక్కసారి గమనించాలన్నారు.

కైరా మేకప్ స్టూడియో ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కైరా మేకప్ స్టూడియో అండ్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. బుధవారం టీచర్స్ కాలనీలో జరిగిన కార్యాలయ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మంచి శిక్షణ అందించి పలువురుకి ఉపాధి కలిగేలా చూడాలని ఎంఎల్ఎ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పొట్లూరి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నేత జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు

టిడిపి యువనాయకులు ముప్పాళ్ళ వెంకట్ చౌదరి జన్మదిన వేడుకలను కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బీబీజాన్, ఉప సర్పంచ్ గంగవరపు చెన్నప నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు గంగినేని శ్రీనివాసులు నాయుడు, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు, జనసేన మండలాధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల, చిన్నా జనసేన, ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్‌తోనే ఉంటాం..

ప్రజాశక్తి - ఉదయగిరి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే ఉంటామని మాజీ సొసైటీ అధ్యక్షులు మూలె వినయ్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొత్తపల్లిలో వైసిపి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40యేళ్లుగా తన తండ్రి రాజకీయంలో ఉన్నారని మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తనకు రాజకీయ భిక్ష పెట్టారని అప్పటినుండి వైసిపిని ఎన్ని కష్టాలు ఉన్న నాయకులను ఆర్థికంగా ఆదుకుంటూ పార్టీకి దూరం కాకుండా కాపాడుకున్నానన్నారు. కానీ మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఉన్న గ్రామంలో సొంత ఇంటిని నిర్మించుకొని పార్టీకి అనేక సేవలు అందించామన్నారు. వాటిని గుర్తించక ఇటీవల మండల కన్వీనర్ నియామకం ఎటువంటి సమాచారం లేకుండా మండల కన్వీనర్‌ను నిర్మించడం బాధాకరమన్నారు. పంచాయతీలలో గ్రామాల అభివృద్ధికి సొంత నిధులు వెచ్చించి నాయకులకు అండగా నిలిచామన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీని కాపాడుకున్నామని రాబోయే రోజుల్లో కూడా పార్టీని వీడకుండా ఎటువంటి నిర్ణయాలకు భయపడకుండా ముందుకు సాగుతామని జగనన్న గెలిపే ధ్యేయంగా పార్టీని

మాట్లాడుతున్న వైసిపి నేత మూలె వినయ్‌రెడ్డి

నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటామన్నారు. అనంతరం పలువురు నాయకులు కనీస సమాచారం ఇవ్వకుండా మండల కన్వీనర్‌ను నియమించడం బాధాకరమని ఈ నిర్ణయం పార్టీని బలహీనపరచడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, మాజీ మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసులు రెడ్డి, బండగానిపల్లి సర్పంచ్ తనయుడు రవీంద్రారెడ్డి, ఉదయగిరి ఉపసర్పంచ్ ముత్తుజా హుస్సేన్, ఆక్కులరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్ పర్యటనను జయప్రదం చేయండి..

ప్రజాశక్తి-దుత్తలూరు : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన గురువారం జరుగుతుందని తెడ్డుపాడు సచివాలయం కన్వీనర్ తాళ్లూరి రాజమోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరులోని చెముడుగుంట జిల్లా సెంట్రల్ జైలు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో జగన్మోహన్ రెడ్డి ములాఖత్ అయ్యి పరామర్శించడం జరుగుతుందన్నారు. అనంతరం అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి మాజీ మంత్రి, కోవూరు మాజీ ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి జగన్మోహన్ రెడ్డి చేరుకుని ఆయనను పరామర్శిస్తారన్నారు. అనంతరం హెలిప్యాడ్‌కు తిరిగి చేరుకుని తాడేపల్లి బయలుదేరి వెళతారన్నారు. ఉదయగిరి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు కనుక వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయవలసిందిగా దుత్తలూరు మండలం తెడ్డుపాడు గ్రామ పంచాయతీలోని ప్రజలకు, పార్టీ నేతలకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

CHANGE OF NAME

I, MOHSIN SHAIK (Old name), Resident of 1-0, Santhi Nagar, Muthukur (Vi) & (M) , SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

SHAKEELA SHAIK
(New name)
W/o. KALESHA SHAIK.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE : NELLORE
E.P.No: 326/2024
Transport Arbitrtion Case (T.R.Arb.) No. 144/2022
Between:
M/s Shriram Finance Limited., Chennai, (Erstwhile Shriram Transport Finance Co, Ltd.,) Rep. by its Sr. Recovery executive and Special power of Attorney Holder Sri. Madhava Korrapati, Nellore ... **Petitioner / D.Hr.,**
and
1. Mr. M. Srinivasulu,
2. Mr. Shaik Rasool Basha
... Respondents / J.Drs.
EXECUTION PETITION FILED UNDER ORDER 21, RULE -11, CLAUSE - 2 SCHEDULE - I FILED BY THE AWARD HOLDER
To **1. Mr. M. Srinivasulu Reddy,** S/o Konda Reddy, Hindu, Age : 45 Years, D.No. 6-606, Opp. Water Tank, Pappula Street, Sivaji Nagar, Nellore City, SPSR Nellore District, Andhra Pradesh. 524001.
పై నెంబరున వాది మీ నుండి లోను బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీ పై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తేది : 04-08-2025 ది కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై తెలిపిన కోర్టులో ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Chukka Ramesh, B.Com., B.L.,
Arigela Venugopal, B., B.Com., L.L.B.,
Shaik Ruhi, M.Sc., L.L.B.,
Advocates

In The Court of The Civil Judge, (Senior Division) Kavali.
S.O.P.No. 1 / 2025
Between :
Garikapati Ravindra Devi,
W/o Late **Anand Daniel,**
R/o Janatha pet North, Kavali.
SPSR Nellore (Dt) - Petitioner
Vs
1) **Garikapati Veronica @ Kondapogu Chilakamma,**
W/o Late **Amrutharao,**
R/o D. No. 4-159,Harijanawada,
Siripuram (V),Medikonduru (M),
Guntur District. - Respondent
2) The **Sr. Divisional Manager,**
LIC of India, Divisional office,
Dargamitta, Nellore-524003.
- Respondent / Garnishee
జనరల్ నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ నంబరున పిటిషనరు అయిన గరికపాటి రవీంద్రా దేవి, మరణించిన గరికపాటి అమృత రావు అను వారికి వారసులమని, సదరు గరికపాటి అమృతరావు LIC of india కందుకూరు బ్రాంచ్ నందు అసిస్టెంట్‌గా పని చేస్తూ, తే01-08-2017దిన మరణించినందున, సదరు అమృతరావుకి పిటిషనర్ వారసురాలైనందున గరికపాటి అమృతరావుకి రావల్సిన డెత్ బెనిఫిట్స్ వగైరాలకు సంబంధించి మొత్తం బెనిఫిట్స్, పిటిషనర్ రాబట్టుకొనుటకు Succession Certificate కోరి, sec. 372 Indian Succession Act ప్రకారం పిటిషన్ దాఖలు చేసుకున్నందుకు గాను **తే11-08-2025**దికి వాయిదావేయబడి ఉన్నది. కనుక ఇందు విషయమై ఎవ్వరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల **ఆ దినం పగలు 10.30.గం.లకు** పై కోర్టుకు హాజరై, తమకు గల అక్షేపణలు తెలుపు కొనవలసినది.
వాయిదా: 11-08-2025
ఇట్లు,
M.సురేష్ కుమార్, B.A.L., B.L.,
J.శ్రీదేవి, B.A., L.L.B.,
పిటిషనర్ తరుపు న్యాయవాదులు, కావలి.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL – XII ADDITIONAL DISTRICT JUDGE, SRIKALAHASTI
MVOP No.14/2025
1. R.Hemalatha @ Pagala Hemalatha, and others ...**Petitioners**
Vs
1. M.Siva (Driver) and others
...**Respondents**
Notice to the Respondent No.1: M.Siva, S/o M.Ramanaiah, Driver of the Lorry, bearing No.AP35X-9333, residing at D.No.7-18, BJP Colony, Bujabuja Nellore, Nellore Rural Mandal, S.P.S.R. Nellore District.
Sir,
Please take notice that the acident O.P. was filed by the petitioners for Rs.80,00,000/- and the same has been posted on 06.08.2025 for your appearance. Please attend on that day before the above said court by 10.30 a.m. and filed your objections if any otherwise the matter will be decided exparte.
Hearing Dt.: 06.08.2025
M.SUNDARA RAMI REDDY
P.GOVINDASWAMY REDDY
Advocate for Petitioners

CHANGE OF SURNAME

I, KOTHA VENKATA RAMI REDDY (Old Name) Son of PONUGOTI VENKA REDDY resident of D.No:4-14-28, Dodlavari Street, Old Town, KAVALI, SPSR Nellore Dist. A.P. hereby declare that i have changed my surname as

PONUGOTI VENKATA RAMIREDDY
(New Name)
Henceforth, I will be known as
PONUGOTI VENKATA RAMIREDDY